యన్.టి.రామారావు


శ్రీరామకృష్ణ చిత్ర

మంచికి మరోపేరు

ఈస్ట్‌మన్ కలర్

సి.యస్.రావు బి.ఎ.(ఆ)

యం. మనోహర్ ఎం.ఏ.



తారాగణం.

నటరత్న పద్మశ్రీ యన్. టి. రామారావు

రామకృష్ణ	....	కృష్ణంరాజు
సత్యనారాయణ	....	ప్రభాకరరెడ్డి
నాగభూషణం	....	అల్లురామలింగయ్య
ముక్కామల	....	వీరభద్రరావు
కె. కె. శర్మ	....	భీమరాజు
సురేంద్ర	....	అప్పారావు

మరియు శరత్‌బాబు

పద్మప్రియ	....	ప్రభ
జి. వరలక్ష్మి	....	జయమాలిని
విజయలక్ష్మి	....	వాణి
సుచిత్ర	....	మున్ని
రమామాలిని	....	పార్వతి

భవానీ మొదలగువారు.

శ్రీ రామకృష్ణచిత్ర వారి

మంచికి మరో పేరు

—కథాసంగ్రహం—

నీతి నిజాయితీలకు ప్రతిరూపం జయంత్. సగటు మనిషి శాంతి సుఖాలతో బ్రతకగలిగే ఆదర్శసమాజ నిర్మాణమే అతని ధ్యేయం. కనుకనే తన తమ్ముడు కిరణ్‌ను పత్రికా విలేఖరిగాను, రవిని పోలీసు ఆఫీసరుగాను, చంద్రికను న్యాయ వాదిగాను రూపొందించాడు. బంధుప్రీతిలేకుండా తమ తమ బాధ్యతలను నిర్వర్తించమని వారికి బోధించాడు. తన సత్ప్ర వర్తనతో 'మంచికి మరో పేర'న్న పేరును సంపాదించు కున్నాడు. మానవసేవ చేస్తున్న డాక్టరు నీలిమ హృదయంలో చోటు చేసుకున్నాడు.

అయితే కుట్రలతో కుతంత్రాలతో అస్తవ్యస్తమై పోయిన సమకాలీన సమాజంలో మంచికి చోటెక్కడుంది? ఆదర్శానికి స్థానమెక్కడుంది? అతని మంచితనానికి ఫలితంగా జయంత్ ఉద్యోగం పోయింది. చెల్లెలు పెళ్ళి చెడిపోయింది. పైగా తను జైలు పాలయ్యాడు. కుటుంబం చెట్టుకోపక్షి, పుట్టకోపక్షిగా విడిపోయారు. దీనితో అతనికి ఈ సంఘంపట్ల కసి, ద్వేషం మాత్రమే మిగిలాయి. ఈ సమాజం మీద తిరగ బడ్డాడు—మంచికి మరోపేరన్న మనిషి వంచనకు ఉపమాన మవటానికి కారణమేమిటి? కారణమేమిటి? కారణమేమిటి?

నేడే వెండితెరపై చూడండి.

పాటలు

రచన :
సి.నారాయణరెడ్డి

పాట–1

నేపధ్యం :
S.P. బాలసుబ్రహ్మణ్యం & పార్టీ

జయ జయ రామ హరే
జయ జయ కృష్ణ హరే
జయ గోవిందా జయ గోపాలా
జయ జగదీశ హరే

ఎండమావిలో నీరు లేదురా
నిండు కడలిలో దారియేదిరా
తీయగతోచే జీవితమ్ములో
కడకు మిగిలేది కటిక చేదురా

నిత్యమధురము రామనామమే
సత్య మహితము రామధామమే

నీవు కోరిన ఈ ధనము
పాప జ్వాలకు ఇంధనము
నీవు నమ్మిన నీ రూపం
గాలిలోన పెట్టిన దీపం

'రామ' అనే రెండక్షరాలతో
లభియించునురా ఇహము పరము

రచన :
సి. నారాయణరెడ్డి

పాట–2

పాడినవారు :
రామకృష్ణ, పి. సుశీల

కళ్ళతో వ్రాసిందే కవిత
మనసుతో పాడిందే మమత
ఓ వనితా ॥

గలగలమని కదిలి కదిలి కడలిలోన కలియును సెలయేరు
వలచిన నా మనసులోన కలిసిన వెన్నెల వాగువు నీవు
చిగురుల సిగలోన విరిసెను పువ్వు! నా
కలవరించు కనులలోని తొలినవ్వే నువ్వు

ఓ వనితా ॥

ఆమె : ఇదా కథ!
అడుగిడి తడబడి తడబడి అడుగిడి నడిచే కలహంసవో
తొలకరి మొయిలుల జిలిబిలి తెరలను తోచే మెరుపుతీగవో
మదనభావం మెదలగా ఉదయించే మధురిమవో
హృదయవీణ మీటగా మధురించే సరిగమవో

ఓ వనితా ॥

ఆమె : ఇదా కథ !!
మల్లెల చిరుజల్లుల వెదజల్లే అల్లరి చూపే చూపు
పరిమళాల తరంగాల నూపే వెచ్చన రూపే రూపు
కలలను పలికించే తలపే తలపు
తుదివరకూ ముడిపీడని తొలివలపే వలపు

ఓ వనితా ॥

ఆమె : అదా కథ !!!

రచన : పాట—3 పాడినవారు :
సి. నారాయణరెడ్డి పి. సుశీల, రామకృష్ణ

అతడు : చెక్కిలి నవ్వింది ! ఎం
చక్కగ నవ్వింది....
నవ్వులన్నీ తోటలోని పువ్వులైనాయి ! తెలి
రవ్వలైనాయి ! తెలి తెలి రవ్వలైనాయి

ఆమె : చెక్కిలి నవ్వింది । ఎం
చక్కగ నవ్వింది....
నవ్వులన్నీ కొమ్మపైని గువ్వలైనాయి । సిరి
మువ్వలైనాయి । సిరిసిరి మువ్వలైనాయి

అతడు : నా నవ్వులు గువ్వలు అయితే । అవి
రివ్వున ఎగిరే పోతే
ఏం చేస్తావు ప్లీడరు పిల్లా ఏం చేస్తావు

ఆమె : పోలీసు కేసు పెడతా....
కాదంటే కోర్టు కెడతా.... Love Court my Lord!!

అతడు : అక్కడ కేసు నెగ్గకపోతే ....

ఆమె : నీ చిక్కని పెదవులతో రాజీపడతాను

ఆమె : నా నవ్వులు రవ్వలు అయితే । అవి
నువ్వే దోపిడి చేస్తే
ఏమవుతానో ఎస్సయిగారూ ఏమవుతానో

అతడు : వారంటు జారీ చేస్తా
ఆపైన అరెస్టు చేస్తా ...

ఆమె : ఎవర్ని ?

అతడు : నిన్నే ।

ఆమె : ఎక్కడ ?

అతడు : కౌగిట్లో !!

ఆమె : పోటీ పడితేనే ప్రేమ పులకితమవుతుంది

అతడు : రాపిడి పెడితేనే రవ్వ విలసితమవుతుంది

ఆమె : హృదియాల కలయికయే ఉదయ రవి చంద్రిత

ఇద్దరు : అదే.... అదే.... మధురజీవనగీతి !

రచన : కృష్ణ | పాట–4 | పాడినవారు : పి. సుశీల, రామకృష్ణ

అతడు : విరిసిన ఊహల పందిరిలో–కురిసెను పూల తలంబ్రాలు
ఆమె : వేచిన చూపుల కలయికలో–తోచెను సన్నాయి రాగాలు
అతడు : సోగకనులలో పరిమళించెనే పలుకలేని నీ పెదవులపిలుపు
ఆమె : కనులకు మనసికి మనసుకు కనులిడి
వెలిగించె చిగురు వలపు ।
అతడు : నా మదిలోన రవళించేది నీ గుండెల వేడిలే స్పందనకాగా
ఆమె : నీవూ నేనూ ఒకటే కాదా ।
అతడు : నచ్చిన నెచ్చెలి నవ్వులలో–వినవచ్చెను వసంతగీతిక
ఆమె : మెచ్చిన ప్రియతమ ముచ్చటలో కనువిచ్చెను
శ్రావణ మేఘమాలిక
అతడు : మనసిచ్చిన ప్రేయసి మచ్చికలో
సిరిలిచ్చెను శారద చంద్రిక
ఆమె : ఋతువుల మారదు అనుబంధం
ప్రకృతి పురుషుల సంబంధం।

రచన : ఆరుద్ర | పాట–5 | పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఆమె : విప్పేమొనగాడున్నాడా? బదులు
చెప్పే మొనగాడున్నాడా
నే నడిగే చిక్కుకథ
నే పొడిచే పొడుపు కథ
పరచుకొని చావిట్లో పడుకుంటుంది
ముడుచుకొని ఒక మూల నించుంటుంది

అతడు : చాప

ఆమె : చూడబోతే చిన్నమంత చిన్నదంట
అది ఎన్ని చీరలు విప్పినా తరగదంట

అతడు : ఉల్లిపాయ

ఆమె : ఉన్నవి ఉన్నవి రెండు రంగులు ఒకటే సీసాలో

అతడు : కోడిగుడ్డు

ఆమె : వెరీగుడ్ !

ఆమె : ఊరందరికి రాతిరిపూట ఒకటే దుప్పటి

అతడు : ఆకాశం

ఆమె : సంతోషం

ఆమె : లోపలతీపి ఒకటి పైనేతీపి ఒకటి అంతాతీపి వేరొకటి

అతడు : లోపలతీపి అరటి పైనేతీపి ఖర్జూరం అంతాతీపి సుగర్
క్యూబ్ తెలిసిందా! తెలిసిందా!

ఆమె : మారుకథ మారుకథ మంకెన్నా
నీకూ నాకూ లంకెన్నా

అతడు : నువు తీసేదేమో గొళ్ళెం
నే వేసేదేమో కళ్ళెం

టెక్నిషియన్స్

పాటలు	–	ఆరుద్ర, సి.నారాయణరెడ్డి, కృష్ణ
సాంగ్ రికార్డింగ్	–	పి.వి.కోటేశ్వరరావు (జెమిని)
		ఎ. ఆర్. స్వామినాథన్
		(విజయ ఎంటర్ప్రైజస్)
రీరికార్డింగ్	–	N. శేషాద్రి (మెజిస్టిక్ స్టూడియోస్)
నేపథ్యం	–	పి. సుశీల, రామకృష్ణ,
		యస్. పి. బాలసుబ్రహ్మణ్యం
అలంకరణ	–	యం. పీతాంబరం, కె. వి. శేఖర్
		ఐ. సాంబయ్య, జయకృష్ణ
దుస్తులు	–	మోకా రామారావు M G.నాయుడు
నృత్యం	–	తంగప్ప
ప్రొడక్షన్ యూనిట్	–	డి. జగన్నాథ్. కె. వి. రమణ
		బెల్లం ప్రకాష్. రామరాజు
ఆఫీస్ ఇన్‌ఛార్జి	–	బి. రామప్రసాదరావు
సహ దర్శకత్వం	–	యం. యస్. చక్రవర్తి
సహకార దర్శకత్వం	–	కొత్రగడ్డ కోటేశ్వరరావు
		వి. సూర్యనారాయణరావు
స్థిరచిత్రాలు	–	చిట్టిబాబు
ఆపరేటివ్ కెమెరామెన్	–	అశోక్ గుంజాల్ తివారి

హక్కుదార్లు

ఆంధ్ర: సీతారాం ఎంటర్ప్రైజస్ (శ్రీ విజయ పిక్చర్స్)

గుంటూరు జిల్లా	:	సుశీల ఎంటర్ప్రైజస్
సీడెడ్	:	జయలక్ష్మి పిక్చర్స్
కర్ణాటక	:	వెంకట్రమణ మూవీస్

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-11


పద్మశ్రీ. నటరత్న సమర్పించు

మంచికి మరోపేరు

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం:

నిర్మాత:



alpana